

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,5 మే 2025 | 8 పేజీలు








# బరితెగించిన అక్రమం.. ప్రాణాలతో చెలగాటం..!



జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయ సిబ్బంది చేతివాటం

## హైటెన్షన్ టవర్ లైన్ వైర్లు ఆనుకొని అక్రమ రెండంస్తుల షాపింగ్ కాంప్లెక్స్

- రెండు ఇంటి నిర్మాణ అనుమతులతో అక్రమంగా 11 సెంట్లలో ఒకే అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్
- బరితెగించి అవినీతి అధికారుల అక్రమాలు
- 132 కేవీ హైటెన్షన్ టవర్ లైన్ క్రిందకి నిర్మాణ అనుమతులా!
- లక్షల్లో సొమ్ములు మింగేసి తిమ్మాపురం పంచాయితీ అధికారుల డెంజర్ ఆట!
- ఏలేరు పంటకాలువ ఆక్రమణ
- బోగస్ అనుమతులు
- నిబంధనలకు వ్యతిరేకంగా 11 సెంట్లలో అతిపెద్ద కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- జిల్లా పంచాయితీ అధికారికి లంచాల్లో వాటాలపై బహిరంగంగా విమర్శలు...?
- అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోకపోతే ప్రాణాలకు ముప్పు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

లంచాలకు అలవాటు పడిన తిమ్మాపురం గ్రామ పంచాయితీ అధికారులు తప్పు అని తెలిసినా... ఇది చేయకూడని పని అని నిబంధనలు చేబుతున్నా ... లంచాల మత్తులో బరితెగించి అక్రమాలకు పాల్పడుతుండటంతో అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచివుండేలా పరిస్థితులు మారాయి. తిమ్మాపురం పంచాయితీ పరిధిలో అచ్చంపేట జంక్షన్ విద్యుత్ పవర్ హౌస్ ఆనుకొని, ఏలేరు పంటకాలువ సరిహద్దుగా అక్రమార్కులు బరితెగించి రెచ్చిపోతున్నారు. 132 కె.వి. హైటెన్షన్ టవర్ లైన్ వైర్ల కిందకి సర్వే నెం.329/2లో గత కార్యదర్శి కేలంగి ప్రియాంక మయూరి బి.ఎ.నెం.67/24గా గుంటముక్కల గంగరాజు పేరు మీద 228 చ.మీ.లలో ఒక అంతస్తులో ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఆ అనుమతులతో బరితెగించిన అక్రమార్కులు 11 సెంట్ల విస్తీర్ణంలో రెండు అంతస్తుల అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ గా నిర్మిస్తూ మొదటి అంతస్తులో 6 షాపులు, రెండవ అంతస్తులో 6 షాపులు మొత్తం 12 షాపులు కాంప్లెక్స్ బోగస్ అనుమతులతో నిర్మాణం చర్చగా సాగుతోంది. ఈ సమయంలో ఫిర్యాదులు రావడంతో జిల్లా పంచాయితీ అధికారి లక్షల్లో దిగమింగి ఇచ్చిన సహకారంతో మొత్తం వ్యవహారం మారినట్లుగా బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో నిజం ఎంత అనేది అధికారులే తేల్చాలి. డిపిఓ లాంటి పెద్దల సహకారం వల్ల అక్రమ నిర్మాణానికి గత సంవత్సరం డిసెంబరులో సక్రమం చేయడానికి రెండు బి.ఎ.నెంబర్లతో ప్లాన్లు మంజూరు చేశారు. హైటెన్షన్ వైర్లు ఉన్నా విద్యుత్ చట్టం 1956లోని 80వ రూల్ ప్రకారం కనీస క్లియరెన్సు పాటించకుండా సహకరించినట్లు తెలుస్తోంది. జిల్లా అధికారి లంచాల సొమ్ములు కోసం బరితెగించి అక్రమాలకు పాల్పడుతూ ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి... రెండు ఇంటి నిర్మాణ అనుమతులతో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అక్రమార్కులకు సహాయ సహకారాలు అందించడంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

- మిగతా 2 లో..



హైటెన్షన్ టవర్ లైన్‌కి క్రిందుగా అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక భాగం



మంజూరు చేసిన ప్లాన్‌లలో ఎక్కడా హైటెన్షన్ టవర్ లైన్ చూపించకుండా ఉన్న ప్లాన్

## ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహనీయుడు మహర్షి భగీరథుడు

**-శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహనీయుడు మహర్షి భగీరథుడు అని, భగీరథ మహర్షి కఠోర తపస్సుతో గంగను దివి నుంచి భువికి తీసుకుని వచ్చారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. భగీరథ మహర్షిజయంతిని పురస్కరించుకొనిగుడారిగుంట భగీరథుని కమ్యూనిటీ హాల్ నందు భగీరథుని విగ్రహానికి పూలమాలలు వేసి శాసనసభ్యులు కొండబాబు ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగాకొండబాబు మాట్లాడుతూ సగరుల కులదైవం భగీరథ మహర్షి కఠోరమైన దీక్షతో దివినుంచి భువికిగంగను తీసుకొని వచ్చారని, జలం ఉన్నచోటే సంస్కృతి,నాగరికతల వికాసం జరుగుతుందని, ప్రజల శ్రేయస్సు కోసం గంగను భూమిపైకి తీసుకువచ్చిన మహర్షి భగీరథుని త్యాగం, దృఢనిశ్చయం మన భారతీయ సంప్రదాయానికి గొప్ప ముద్ర వేసాయని, పట్టుదలతో స్వర్గం నుండి గంగా నదిని భూమికి తెచ్చిన గొప్ప వ్యక్తిని ఆయనను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని, భగీరథుని కృషి ఆయన పట్టుదల, మనందరికీ స్ఫూర్తిదాయకమ మని భగీరథ మహర్షి ఆశయాలను పట్టుదలను ఆదర్శంగా తీసుకుని అందరూ ముందుకు సాగాలని కొండబాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులుమల్లిపుడి వీరు,వాసంశెట్టి చిట్టప్ప, మాకిరెడ్డి భాస్కర్ బాబు, నక్క కిషోర్, తంగెళ్ల రాముడు, ఒమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ధాన్యంని వెంటనే కొనుగోలు చెయ్యాలి..

**- వైస్సార్‌పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డెల్టాలో రబీరైతులు పండించిన ధాన్యాన్నిపూర్తిస్థాయిలో కొనుగోలు చేయలని లేకపోతే రైతులకు దన్నుగా ఉద్యమం చేస్తామనివైఎస్సార్‌సీపీ జిల్లాఅధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ధ్వజమెత్తారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం చేతులు ఎత్తివేసిందని ధ్వజమెత్తారు. తక్షణమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పునః ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మద్దతు ధరతో పూర్తిగాకొనుగోలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమలాపురంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో ఆదివారంఉదయంఏర్పాటుచేసినవిలేకర్ల సమావేశం లో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల లక్ష్యాలు (టార్గెట్లు) పూర్తయ్యాయని కొనుగోళ్లు ఆపేయడంపై జగ్గిరెడ్డి నిలదీశారు. జిల్లాలో 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి లక్ష్యంగా ఉంటే ప్రభుత్వం కేవలం 2లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసేందుకులక్ష్యంగానిర్ధేశించుకోవడంచాలా బాధా కరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా మూడు లక్షలకు పైగా ఉన్న మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని దళారులకు అయినకాడికి అమ్ముకోమని కూటమి ప్రభుత్వం సంకేతాలు పరోక్షంగా ఇచ్చినట్లే ఉందని జగ్గిరెడ్డి అన్నారు. జిల్లాలో ప్రభుత్వపరంగా ధాన్యం కొనుగోళ్లలో ఘోర వైఫల్యం చెందిన కూటమి ప్రభుత్వంపై రెండు, మూడు రోజుల్లో పార్టీ తరపున

- తరువాయి 2లో..

# బరితెగించిన అక్రమం... ప్రాణాలతో చెలగాటం...!







**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా తిమ్మాపురం గ్రామ పంచాయితీ నిలుస్తోంది. అనుమతుల్లేకుండానే, ఇంటి నిర్మాణ అనుమతులు పొంది, వాటికి పూర్తి వ్యతిరేకంగా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పక్కా ప్లాన్‌తో లంచాలు లక్షల్లో మింగి ఇస్తున్న అనుమతులకు, అక్కడ జరుగుతున్న నిర్మాణాలకు పొంతన ఉండటం లేదు. పూర్తి వ్యతిరేకంగా నిర్మాణాలు సాగిస్తున్నా..అధికారులు అడ్డుకోకుండా అక్రమార్కులు మరింత సహకారం అందిస్తూ చేస్తున్న దందాపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఆ షాపింగ్ కాంప్లెక్ నిర్మాణాలు బోగస్...**

ఒకవైపు ఏలేరు కాలువ, దాని పక్కనే 132 కేవీ హైటెన్షన్ వైర్లు , మరోవైపు పిఠాపురం-కాకినాడ 100 అడుగుల హైవే రోడ్డు, ఇటువంటి సైటుకి ఒక అంతస్థు నిర్మాణ అనుమతులే అతి గొప్ప. అటువంటిది కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అవినీతి పరాకాష్టగా చెప్పవచ్చు. ఈ నిర్మాణ అనుమతుల వివరాలు ఇలా ఉన్నాయి. గత సంవత్సరం మే నెలలో లక్షల్లో లంచాలు మింగి లింక్ డాక్యుమెంట్ 737/1955 ను పరిశీలించకుండా అప్పటి పంచాయితీ కార్యదర్శి ప్రియాంక మయూరి 228 చ.మీ. స్థలంలో ఒక అంతస్థు ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. ఈ అనుమతులతోనే అతనికి గల దస్తావేజు నెం.2964/21లో 11 సెంట్ల స్థలంలో రెండు అంతస్థులలో 12 షాపులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి బరితెగించారు. ఈ అక్రమ నిర్మాణంపై చాలా ఫిర్యాదులు రావడంతో జిల్లా పంచాయితీ అధికారి సహకారంతో చక్రం తిప్పినట్లు బహిరంగంగా చెబుతున్నారు. చిత్రంగా హైటెన్షన్ 132 కె.వి.టవర్ ల్కైన్ వైర్లు ఉన్నా.. గత సంవత్సరం డిసెంబరులో మరో రెండు ప్లాన్లు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. బి.ఎ.నెం.67/24ను మార్పు చేసి బి.ఎ.నెం. 103/24గా రెండు అంతస్థులు ఇంటి నిర్మాణానికి అనుమ తులు మంజూరు చేయడంతోపాటు మిగిలిన స్థలంలో బి.ఎ.నెం. 104/24గా మరో రెండు అంతస్థుల ఇంటి నిర్మాణ ప్లాన్‌ను మంజూరు చేశారు. అప్పటికే అక్కడ 11 సెంట్లకు పైగా స్థలంలో ఒకే స్లాబ్ గా 12 షాపుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రెండు అంతస్తులు పూర్తి చేశారు. అయినా నిబంధనలకు వ్యతిరేకంగా ఏలేరు కాలువ, హైటెన్షన్ వైర్లు క్రిందకి భవంతి వస్తున్నా బరితెగించి మరీ అనుమతులు మంజూరు చేయడం వెనుక జిల్లా పంచాయితీ అధికారి అవినీతి, లక్షల్లో మామూళ్ళు దిగమింగడం వల్లే ఇంత అక్రమం జరిగి ప్రజల ప్రాణాలు పణంగా పెట్టినట్లు బహిరంగంగా చెబుతున్నారు.

**'కుడా' అధికారుల్లో నిర్లక్ష్యం..!**

కాకినాడ టూ పిఠాపురం 100 అడుగుల హైవే రోడ్డుకు ఆనుకొని 550 చ.గ.లలో ఎటువంటి సెట్‌బ్యాక్స్ వదలకుండా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్నా, కళ్ళకు కనిపిస్తున్నా కనీసం తనిఖీ చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెబుతున్నారు. ఇదే కుడా నుంచి అనుమతులు పొందాలంటే దాదాపు అసంభవం. పంచాయితీ అధికారుల ఇంటి నిర్మాణ అనుమతులకు పూర్తి వ్యతిరేకంగా షాపింగ్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణంలో హైటెన్షన్ వైర్ల వల్ల విద్యుత్ ఘాతానికి గురై ఎవరైనా చనిపోతే దానికి ఎవరిది తప్పుగా చెప్పాలి. అలాగే 12 షాపుల కాంప్లెక్స్ నిర్మాణంతో పార్కింగ్ లేకపోవడంతో పెద్ద రోడ్డుకి తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తే అవకాశం వుంది.షాపులలో కొనుగోలుకు వచ్చినవారు పొరపాటున మేడపైకి వెళితే ప్రాణాలు పోవడం ఖాయంగా చేబుతున్నారు.

**రెండు ఇంటి అనుమతులు పొంది**
**ఒకే షాపింగ్ కాంప్లెక్స్ అక్రమ నిర్మాణం**

బి.ఎ.నెం.103/24,బి.ఎ.నెం.104/24లతో రెండు విడివిడిగా ఇల్లు నిర్మించుకోవడానికి ఇద్దరు వ్యక్తులు అనుమతులు పొందారు. కానీ ఇచ్చిన అనుమతులు తుంగలోకి తొక్కి పూర్తి వ్యతిరేకంగా కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి మొత్తం స్థలం 550 చ.గ.లలో అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ లేకుండా కమర్షియల్ నిర్మాణం సాగిస్తూ అక్రమార్కులు బరితెగించారు. చర్యలు తీసుకోవాల్సిన జిల్లా పంచాయితీ అధికారి అక్రమార్కులతో చేతులు కలిపి సహకరించడం చూస్తుంటే చాలా దారుణంగా ఉందని చెప్పక తప్పదు. వెంటనే ఈ అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేసి ప్రజల ప్రాణాలు కాపాడటంతోపాటు, నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమాలకు పాల్పడినందుకు రెండు ప్లాన్లను రద్దు చెయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**హైటెన్షన్ వైర్లు నిబంధన**

విద్యుత్ చట్టం 1956లోని 80వ రూల్ ప్రకారం హైటెన్షన్ ల్కైన్‌కు కనీస క్లియరెన్స్ పాటించాలి. కారిడార్‌కు 132 కేవీ హైటెన్షన్ విద్యుత్ ల్కైన్ టవర్‌కు మధ్యనుంచి ఇరువైపులా 13.50 మీటర్ల కనీస క్లియరెన్స్ ఉండాలి. అదేవిధంగా ల్కైనుకు అడ్డంగా 2.90 మీటర్లు, నిలువుగా 4.60 మీటర్లు ఉండాలి. ఈ నిబంధన పాటించకుండా ఇంటి నిర్మాణ ప్లానులను మంజూరు చేసిన అధికారులపై చట్టపర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## 10 వరకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదే శాల మేరకు ఎస్సీ కార్పొరే షన్ ద్వారా వివిధ యూనిట్ల కింద రుణ సహాయం పొందగోరు అభ్యర్థులు ఈ నెల 10 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం.అం జయ్య తెలిపారు. ఏప్రిల్ 14 నుండి ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు కలిగి, 21సం నుండి 50 లోపు వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకో వడానికి అర్హులని ఆయన తెలిపారు. ఆన్లైన్ ప్రక్రియ అనంతరం సంబంధిత శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది ముఖాముఖిలు నిర్వహించిన అనంతరం రుణాలు పొందేందుకు అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు.40 నుండి 50 శాతం సబ్సిడీతో యూని ట్లకు రుణం పొందవచ్చును అన్నారు. రవాణా శాఖ సంబంధించి రుణ సహాయం పొందగోరు వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వ్యవసాయ పనిముట్లకి సంబంధించి రుణం పొందాలనుకునేవారు ఐదుగురు సభ్యులుగా ఏర్పడితే 10 లక్షల వరకు సహాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈనెల 10వ తేదీ ఐదు గంటల లోపు ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారు ముఖాముఖిలకు అర్హత సాధిస్తారని కమిషనర్ తెలిపారు.

## రైతులు పండించిన ధాన్యంని వెంటనే కొనుగోలు చెయ్యాలి..

మొదటిపేజి తరువాయి

ఉద్యమం చేపడుతున్నట్లు జగ్గిరెడ్డి ప్రకటించారు. రైతుల పక్షాల చేపట్టే ఈ ఉద్యయంపై ఓ తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల వారీగా ధాన్యం దిగుబడుల లక్ష్యాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు నుంచి పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వంలో కనిపించండం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై మోసపూరిత ప్రకటనలు చేస్తూనే ఉన్నారని ధ్వజమెత్తారు. ప్రతీసారి ప్రశ్నిస్తాను అని చెప్పే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇప్పుడు ధాన్యం కొనుగోళ్ల వైఫల్యాలపై ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని జగ్గిరెడ్డి నిలదీశారు.

ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణరావు, మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు, అమలాపురం నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ ధాన్యం పండించిన రైతులపై అటు ప్రభుత్వం పగ పట్టినట్లే ప్రకృతి కూడా అకాల వర్షాల పేరుతో పగపట్టిందని ఆదేదన వ్యక్తం చేశారు. జగ్గిరెడ్డి నాయకత్వంలో రైతుల నుంచి ప్రతీ ధాన్యం గింజా కొనుగోలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని వారు ప్రకటించారు. ప్రభుత్వం మెడలు వంచి జిల్లా రైతులకు న్యాయం చేస్తామని ప్రకటించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, పి.గన్నవరం నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి, అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, అమలాపురం, అల్లవరం ఎంపీపీలు కుడుపూడి భాగ్యలక్ష్మి, ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యులు పందిరి శ్రీహరి రామగోపాల్, గెద్దం సంపతరావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, అమలాపురం పట్టణం, రూరల్,అల్లవరం మండలాల పార్టీ అధ్యక్షులు సంసాని బులినాని, గుత్తుల చిరంజీవి, కొనుకు బాపూజీ, పార్టీ అనుబంధ కమిటీల అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, వంగా గిరజా కుమారి, తోరం గౌతమ్ రాజా, మిండగుదటి శిరీష్, కాశి మునికుమారి, సూదా గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో తాము సైతం... అంటూ పోలీసుల కృషి

**- ఇతర శాఖలతో సమన్వయం : వృక్షాల తొలగింపు**





**కైకలూరు,మేజర్ న్యూస్ :** భానుడి భగభగలకు ప్రజలు అల్లాడుతున్న వేళ ఆదివారం అనుహ్య మార్పుతో భారీగా ఈదురుగాలులతో,మెరుపులతో కూడిన గాలి వాన బీభత్సంతో భారీ వృక్షాలు నేలకొరిగాయి. సుమారు రెండుగంటలపాటు కురిసిన భారీ వర్షంతో స్థానికతాసిల్దార్ కార్యాలయం. వెలమపేట. ఆటపాక ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్ల పైకి చేరింది.

ఈదురు గాలుల తీవ్రతకు విద్యుత్ సరఫరా తీవ్ర అంతరాయం ఏర్పడింది. కైకలూరు రైతు బజార్ దగ్గర పెద్ద పెద్ద గాలులు వర్షము కారణముగా జాతీయ రహదారిరోడ్డుకు అడ్డంగా పడిన పెద్ద వృక్షాలను తొలగించారు. దీనితో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయాలు లేకుండా చేసిన రోడ్ సేఫ్టీ మొబైల్ 8 సిబ్బంది. ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్ ఆధ్వర్యములో వృక్ష తొలగింపు ప్రత్యేక కార్యాచరణ నిర్వహించినారు. ప్రజల భద్రతకు ప్రమాదకరమైన పరిస్థితిని గమనించిన వెంటనే రోడ్ సేఫ్టీ మొబైల్ 8 సిబ్బంది బాలాజీ,గోవిందులు జెసిబిల సాయంతో వృక్షాలను తొలగించినారు. టౌన్ పోలీసు అధికారులు సదరు ప్రాంతంలో రోడ్డును ఇతరశాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వృక్షాలను తొలగించారు. రోడ్డుపై పడిపోయిన 8పెద్ద వృక్షాలను తొలగించడంతో పాటు,ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకున్న పోలీస్ సిబ్బంది.వృక్షాలను తొలగించిన విషయంలో ప్రజలు పోలీస్ సిబ్బందిని అభినందించినారు.

# తడిసిన ధాన్యాన్ని కౌలు రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

**– జగ్గంపేట నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరావు డిమాండ్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు అలాగే కౌలు రైతులు కల్లాలపై వేసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఈ అకాల వర్షాలకు తడిసిపోయి ధాన్యాన్ని చూసి రైతులు మున్నీరవుతున్నారు నేను కాట్రావులపల్లి వెళ్లి రైతుల దగ్గరకు వెళ్లి పరిశీలించగా రైతులందరూ గగోలు పెడుతున్నారు. గత వారం రోజులుగా ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లర్లు కొనుగోలు చేయకపోగా ఈ అకాల వర్షాలు వచ్చి రైతులకు కష్టాలు తెచ్చాయి. ఈ ప్రభుత్వం ప్రకటించిన సీఎంఆర్ రేట్ 1750 కి అమ్మితే మా కష్టాలు తీరుతాయని ఎంతో ఆశపడితే ఈరోజు కురిసిన వర్షానికి పూర్తిగా ధాన్యమంతా తడిసిపోయిన పరిస్థితి నేను రైతుతో మాట్లాడితే సరైన టైంలో మిల్లర్లు కొనడానికి ముందుకి రాక ధాన్యం తేమ 10% ఉంది 20% ఉంది అని కాలయాపన చేస్తూ పండించిన ధాన్యాలను మిల్లర్లు కొనక పోగా ఈరోజు ఇటువంటి పరిస్థితి వచ్చిందని రైతులందరూ లబోదిబోమంటు న్నారు ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశానికి రైతే రాజు అని ఎన్నో ప్రగడ్బాలు పలికిన మనమే రైతుని నట్టేట ముంచే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది గత ప్రభుత్వంలో ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ఇప్పుడున్న నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలు చేసి రైతుని మేము కాపాడుతాం రైతుకు పూర్తి మద్దతు ధర ఇస్తాం అని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చారు కానీ ఈరోజు వారి సమయం వచ్చేసరికి చేతులు ఎత్తేసినటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వాలకు ఉంది అలాగే దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారందరినీ ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను ఇంతవరకు ఏ ఒక్క నాయకుడు గాని అధికారులు గాని పరిశీలించిన దాఖలాలు కనపడలేదు కాబట్టి ప్రజలను రైతులను నమ్మించి సమయం వచ్చినప్పుడు దాటవే స్తున్నారే తప్ప రైతులకు గాని ప్రజలకు కానీ పరిశీలించిన దాఖలాలు కనబడలేదు రైతులందరూ లబోదిపోమంటుంటే ఒక్క అధికారి కానీ ఒక నాయకుడు కానీ పరామర్శించిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు కాబట్టి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు పూర్తిగా పరిశీలించి కౌలు రైతులకు తగు న్యాయం చేయాలని అలాగే ఏవైతే తడిసిన ధాన్యం ఉందో ఆ ధాన్యానికి తగిన మద్దతు ధర 1750 చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను రైతులందరూ కలిసి మిల్లర్ల దగ్గరకు రైతు భరోసా కేంద్రాలకు వెళితే తడిసిన ధాన్యానికి 1200 1300 వస్తాది అని చెబుతున్నారు తప్ప ధాన్యాన్ని తీసుకెళ్లే పరిస్థితి లేదు. ధాన్యం అంత మొక్క వచ్చేసి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఈరోజు ఏర్పడింది. కాబట్టి ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకొని రైతులందరినీ ఆదుకోవాలని లేదు అంటే వాళ్లకు ఆత్మహత్య శరణ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఘనంగా మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ రాజా జన్మదిన వేడుకలు





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పంతం నానాజీ మాట్లాడుతూ రాజా తన కృషి పట్టుదల తో అతి చిన్న వయసులో ఎంత గొప్ప పదవిని సాధించడం గర్వకారణం అని, అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రావు కూడా 33 సంవత్సరాల వయసులోనే గొప్ప నాయకుడిగా ఎదిగాడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అంతటి గొప్పవాడు కావాలని కోరుకుంటున్నానని తెలియజే శారు. అలాగే వల్లూరి రాజా మాట్లాడుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా నా సోదరులందరూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పంతం నానాజీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఎంతటి గౌరవాన్ని ఇచ్చిన పంతం నానాజీకి,డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్‌కి, సీఎం చంద్రబాబు నాయుడుకి, మన కూటమికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని తెలియజేశారు.

# ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**– పిఠాపురం మండల అధ్యక్షులుగా కేదారిశెట్టి రామారావు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పిఠాపురం మండల ఆర్యవైశ్య నూతన కమిటీ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జిల్లా అధ్యక్షులు కంచర్ల వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అధ్యక్షతన నిర్వహించారు. పిఠాపురం మండల ఆర్యవైశ్య అధ్యక్షులుగా కేదారి శెట్టి వెంకట సూర్య గంగాధర రామారావు అనే రాంబాబు, ఉపాధ్యక్షులుగా మద్దాల బుచ్చిరాజు, కేతవరపు కృష్ణ, మండల కార్యదర్శిగా కొత్త దత్తు, అదనపు కార్యదర్శిగా లక్క రాజా, కోశాధికారిగా కొత్త లక్ష్మీనారాయణ, మండల డైరెక్టర్ గా ఇమ్మడిశెట్టి ప్రసాద్, కంచర్ల బదరీ లు నూతన కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ... ఆర్య వైశ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అంతకుముందు నూతన కార్యవర్గ సభ్యులు పిఠాపురం మండల ఆర్యవైశ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో జ్యోతి ప్రజ్వలన చేశారు.

కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రగల్పాటి కనకరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారాయుడు, మాజీ జిల్లా అధ్యక్షులు పల్లకూరి బంగారం, కాసు శ్రీనివాస్, వానరాశి శ్రీనివాస్ గుప్తా, గొల్లపూడి సాయి చలమయ్య, దంగేటి శ్రీ రామకృష్ణ, లక్కి శెట్టి బాబులు, కోసెట్టి సూరిబాబు, కుసుమంచి పాపారావు, కేదార శెట్టి నానాజీ, గొల్లపూడి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు భగీరథుడు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భగీరథ మహర్షి తన అకుంఠిత దీక్ష పట్టుద లతో అఖండ ప్రాణికోటికి నీరు అందించిన గొప్ప మహానుభావుడని శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. ఆదివారం భగీ రథ మహర్షి జయంతి పురస్కరించుకుని కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పద్మశ్రీ హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎందరో మహా ఋషులు, మహానుభావులకు నిలయం అయిన మన భారతదేశం పుణ్యదేశం అన్నారు. అకుంఠిత దీక్ష పట్టుదలతో అఖండ ప్రాణికోటికి భగీరథ మహర్షి నీరు అందించి మనకందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. పట్టుదల, తపన ఉంటే ఎంత కష్టమైనా పనినైనా సాధించవచ్చు అని భగీరథ మహర్షి జీవితంలో ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కాలగర్భ ంలో కలిసిపోతున్న ఎందరో మహనీయుల యొక్క సేవలను, వారి చరిత్రను నేటి తరానికి అందించినే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భగీరథ మహర్షి జయంతిని అధికారంగా చేయడం గొప్ప శుభ పరిణామం అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరి పాలన అధికారి రామ్మోహన్ రావు, సగర సంక్షేమ సంఘం సభ్యులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తక పఠనం, కథలపై అవగాహన



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం శాఖా గ్రంథాల యంలో వేసవి శిక్షణా తరగతులలో భాగంగా గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు వినిపించడం, ఇంగ్లీష్ గ్రామర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామి వారి కళ్యాణంకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

**– ఆహ్వాన పత్రం అందించిన దేవస్థానం ఛైర్మన్ ఐవి రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూకు అన్నవరం వీర వెంకట సత్యనారా యణ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం పత్రం అందించి ఆహ్వానం పలికిన అన్నవరం దేవస్థానం వ్యవస్థాపక ఛైర్మన్ ఐవీ రోహిత్, కార్యనిర్వాహణాధికారి వీర్ల సుబ్బారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతా యని కల్యాణం మే 8వ తేదీ గురువారం రాత్రి 8 గంటల నుండి 9:30 వరకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం పత్రం అందించేందుకు విచ్చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆపద్బాంధవుడుగా కూటమి ప్రభుత్వం



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రైతులకు కూటమి ప్రభుత్వం ఆపద్బాంధవుడు గా పనిచేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం జిఆర్‌టి గ్రాండ్ హెటల్‌లో పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం కంటే కూడా అదనంగా 11 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రబి, ఖరీఫ్ సీజన్లలో 37 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిందని, కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలో 48 లక్షల 43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రెండు సీజన్లో కొనుగోలు చేసిన దాని కంటే కూడా కూటమి ప్రభుత్వం అదనంగా 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి 11 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటలలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, నిజాయితీగా రైతాంగానికి అండగా నిలబడుతూ 48 లక్షల 43 వేల మెట్రిక్ టన్నుల దాన్యం ఖరీఫ్ లోను రబీ లోనూ కొనుగోలు చేయడం జరిగిందని, మరో 10 లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో మరో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పై సమీక్షించి అన్ని జిల్లాలకు ధాన్యం కొనుగోలుకు నిర్ణయిం చిన టార్గెట్లను పెంచడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లు కూడా రైతులకు అండగా ఉండాలని ఆయన సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలో 2 లక్ష 50 వేల మెట్రిక్ టన్నులు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 97 వేల మెట్రిక్ టన్నులు, కాకినాడ జిల్లాలలో 58,645 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మొదటిసారి రైస్ మిల్లర్లకు సీ.ఎం.ఆర్. బ్యాంక్ గ్యారంటీ విషయంలో డబ్బులు సరిపోవడం లేదని 1:2 బ్యాంక్ గ్యారెంటీ సదుపాయాన్ని కల్పించామని ఆయన తెలిపారు. రైస్ మిల్లర్లందర్నీ నేను కోరుతున్నానని, రేపు నిర్వహించే సమావేశంలో రైస్ మిల్లర్లు అందరూ పాల్గొనాలని ఆయన అన్నారు. మిల్లర్లు కూడా రైతులకు అండగా నిలబడాలని ఆయన కోరారు. వర్షాలు కురిసాయని హడావిడి చేసి, సంచులు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన అన్నారు. రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే సీఎంఆర్ ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ జిల్లాలో అధునాతన రైస్ మిల్లులు, భారీ రైస్ మిల్లులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీరందరూ రైతుల పక్షాన్ని నిలబడాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు గోనె సంచులను రైతుల కోసం సిద్ధంగా ఉంచాం అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి సమ స్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. గతంలో ఎకరాకు 30 నుండి 32 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో 60 బస్తాల దిగుబడి వస్తున్నదని, ఇది మంచి పరిణామమన్నారు. గత ప్రభుత్వం 1674 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి వెళ్లిపోయిందని, నెల రోజుల్లోనే ఆ డబ్బులు రైతులు ఖాతాల్లో కూటమి ప్రభుత్వం జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం మిల్లర్లకు పెట్టిన 400 కోట్ల రూపాయలు బకాయిలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. పులివెందుల నియోజ కవర్గంలో 20 మంది కౌలు రైతులు చనిపోతే వారికి గత ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయం అందించ లేదని, పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.రబీ, ఖరీఫ్ సీజన్లో 11 వేల కోట్ల రూపాయలకు పైగా ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల లోగా రైతుల ఖాతాలో సొమ్ము జమచేసి ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తేమ విషయంలో 17 శాతం నుండి 24 శాతం వరకు వెసులుబాటు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు చేసేటప్ప టికి ఒకే కంపెనీకి చెందిన మిషన్లను ధాన్యం కొనుగోలు చేసే రైతు సహాయ కేంద్రంలోనూ, మిల్లులోను ఒకే కంపెనీకి సంబంధించిన మిషన్లను ఏర్పాటు చేసి తేమ శాతంలో ఎటువంటి తేడాలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతున్నాయి మంత్రి తెలిపారు.

ఈ పత్రికా విలేకరుల సమావేశంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రభృతులు పాల్గొన్నారు.

# రూ.4.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు తరగతుల నిర్మాణం



**– శంకుస్థాపన చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి ప్రధానమంత్రి ఉషా పథకం కింద మంజూరైన రూ.4.10 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం సర్వరాయ షుగర్స్ (చెల్లూరు) మంజూరు చేసిన సి ఎస్ ఆర్ నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటుచేసిన ఫర్నిచర్ ను మంత్రి సుభాష్‌తో పాటు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా విద్యకు అత్యధిక ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి ఉషా పథకం కింద రాష్ట్రంలో మొత్తం 19 కళాశాలలకు నిధులు మంజూరు చేశారని మంత్రి సుభాష్ తెలిపారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య, గ్రామీణ విద్యార్థుల సంఖ్య ఆధారంగా ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది అన్నారు. ఈ నిధులు ద్వారా 13 అదనపు తరగతుల నిర్మాణం పూర్తవుతుందన్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యకు సంబంధించి ఎలాంటి సహకారం అవసరమైన చేయడానికి తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా విద్యకు సంబంధించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్య బోధనకు మరింత సౌకర్యం ఏర్పడుతుందన్నారు. అదనపు తరగతులు త్వరితగతిన నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామకృష్ణ, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, అక్కల రిశ్వంత్ రాయ్, నాయుడు మాస్టర్, కళాశాల సిబ్బంది, వార్డు కౌన్సిలర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసి సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఇటీవల పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పిఎసి) సభ్యులుగా నియమితులైన రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ని రామచంద్రపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## జై ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారు జయప్రకాశ్

**– వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.హెచ్.సుమిత్రానందన్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జై ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారు జయప్రకాష్ నియమితులైనట్లు జై ఆంధ్ర సమాచార హక్కు సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.హెచ్.సుమిత్రానందన్ తెలి పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జై ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండారు జయప్రకాశ్‌ను నియమించడం జరిగింద న్నారు. కాకినాడలో జరిగిన జై ఆంధ్ర– 2022 సమావేశంలో కీలక పాత్ర పోషించి ఈ పదవికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాష్ మాట్లా డుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ ఎవ రికి ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటానని, త్వరలో ఈ జిల్లాలో సమావేశం మరియు ఆర్టిఐ 2005 చట్టంపై అవగా హన సదస్సు ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాష్ట్ర పదవికి ఎంపికైన జయప్రకాశ్‌కు కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామాలయంలో 'కూచిపూడి' శిక్షణ ప్రారంభం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లోని శ్రీ విరాట్ విజయ ఆంజనేయస్వామి సహిత శ్రీ కోదండ రామాలయం మండపంలో కూచిపూడి నృత్య శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. శ్రీ రామాంజనేయ కూచిపూడి నాట్యం వారి సారథ్యంలో ది వెంక ట్రాయ నాట్య బృందం కూచిపూడి, భరత నాట్య కళాకారులు డాక్టర్ శ్రీ సప్పా యశోదకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిసు న్నట్లు తెలిపారు. గ్రామంలో 6 సంవత్సరాలు నుండి 25 సంవత్స రాలు వారి వరకు కూచిపూడి నృత్యం నేర్పిస్తారని, ఇప్పటికే 26మంది బాలబాలికలు చేరడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ వేసవి సెలవులలో కూచిపూడి నృత్యం నేర్చుకోవడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కావడానికి ఇదొక సదవకాశంగా భావిస్తున్నామని పిల్లల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అవకాశం కల్పించిన శ్రీ రామాంజ నేయ కూచిపూడి నృత్యం వారు సూరిశెట్టి కృష్ణ, కూచిపూడి, భరతనాట్య నృత్య దర్శకులు డాక్టర్ సప్పా యశోద కృష్ణకి ధన్యవా దాలు తెలియజేశారు. నృత్యం నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన అభ్యర్థులు సెల్ ఫోన్ నంబర్లు 9441194105, 9397912155లో సంప్రది ంచాలని రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ పేర్కొన్నారు. కాకినాడ నగరంలో ఇటీవల ముగుసిన నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా కాకినాడ 12వ డివిజన్ నూకాలమ్మ మాన్యం ప్రాంతంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ సారధ్యంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కశింకోట చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ చైర్మన్ లావేటి అప్పారావు, కడలి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ముఖ్యఅతిధులుగా పాల్గొని అమ్మవారిని దర్శించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నప్పటికీ వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతమంది భక్తులకు ఇంతచక్కటి భోజనాలు ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కోరిక కోర్కెలు తీర్చే దేవతగా ఎన్నో ఏళ్ళుగా పూజలందుకుంటున్న అమ్మవారికి ఎంతో ఘనంగా ఉత్సవాలు జరిపించడంతో పాటు మరింత ఘనంగా అన్నదానం కూడా ఏర్పాటుచేయడం అభినందించదగిన విషయం అని, వచ్చే సంవత్సరం ప్రభుత్వ సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశాలతో భక్తులు మరియు దాతల సహకారంతో ఉత్సవాలను ధిగ్విజయంగా పూర్తిచేసుకోవడం జరిగిందని, ఈరోజు సుమారు 5వేల మందికి మాంసాహార భోజనాలు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, టి.ఎన్.టి.యు.సి నాయకులు గదుల సాయిబాబా, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత, తెలుగుదేశం పార్టీ నాయకులు గాది శివరామకృష్ణ, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తుమ్మల కొండలరావు, పేకేటి భాస్కరరావు, కట్ట వీరబాబు, అల్లం గోవిందు, కుందు సత్యం, దిబ్బాడ పోలరాజు, ఎస్.శ్రీనివాస్, ఆలయ కమిటీ సెక్రటరీ మద్దుకూరి రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు నిమ్మల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొమ్మన సూర్యప్రకాష్, కోశాధికారి దారపు సురేష్, కార్యనిర్వహణ కార్యదర్శి బటాని సత్తిబాబు, ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ జి రామ లక్ష్మణ్, వైస్ చైర్మన్ గంపల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కేశవరపు శివ, మీడియా కోఆర్డినేటర్ అద్దంకి కిషోర్ కుమార్, ప్రచార కార్యదర్శి లింగాల శివ, కార్యదర్శి చిక్కాల శ్రీకాంత్, కార్యదర్శి జట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి చిక్కాల జాన్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా ఐపీఎస్ సుస్మితకు ఘన వీడ్కోలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న ఐపీఎస్–2023 బ్యాచ్ ఆర్.సుస్మిత, తదుపరి శిక్షణకు రాష్ట్ర డీజీపీ కార్యాలయం, మంగళగిరి వెళుతున్న సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆదివారం ఘన వీడ్కోలు పలికారు. తమిళనాడు రాష్ట్రంలోని కడలూరుకు చెందిన కుమారి సుస్మిత 2023 సంవత్సరంలో ఐపీఎస్ సెలెక్ట్ అయ్యి, శిక్షణ నిమిత్తం, కాకినాడ జిల్లాలో సుమారు 5 నెలలు పాటు, జిల్లా పోలీస్ కార్యాలయం, కాకినాడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, తిమ్మాపురం పోలీస్ స్టేషన్లలో శిక్షణ పొందారు. కుమారి సుస్మిత మాట్లాడుతూ, తనకు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ శిక్షణలో చట్టపరమైన పరిపాలనాపరమైన అనేక అంశాలు తెలియచేసినట్లు, తాను కాకినాడ జిల్లా నందలి పోలీస్ స్టేషన్ల నందు ప్రజా సమస్యల పరిష్కారం మరియు కేసుల దర్యాప్తులో అనేక విషయములు తెలుసుకున్నట్లు తెలియజేశారు. జిల్లా పోలీసులు, ప్రజలు తనను ఎంతో ఆదరించారని, ఇక్కడవారిని మరిచిపోలేనని తెలియజేశారు. అదనపు ఎస్పి ఎఆర్ ఎస్. శ్రీనివాస రావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్, సిఐ డీసీఆర్బీ ఈశ్వరుడు, కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ, పలువురు ఎస్సైలు, సిబ్బంది హాజరు అయ్యి, ఘనంగా వీడ్కోలు పలికారు.

## గ్రామీణ ఆటల పోటీలు



**రావులపాలెం, మేజర్ న్యూస్** : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న వలస కూలీల చిన్నారులు మరియు బిక్షాటన చేసుకునే చిన్నారులకు శ్యామ్ జాదుగర్ మాయా ఈబడి ద్వారా గ్రామీణ ఆటల పోటీలను శని, ఆదివారాల్లో నిర్వహించారు. తొక్కుడు బిల్ల, తాడాట, బొంగరాలాట, గోలీలాట, ఉప్పలగుప్ప వంటి గ్రామీణ ఆటల్లో ప్రతిభ చూపిన సుమారు 30 మంది చిన్నారులకు ఆదివారం బహుమతులతో పాటు దుస్తులను శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్, అన్నపూర్ణ, మోహిత్, సీత, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని భగీరథునికి పూలమల వేశారు. సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ భగీరథులు ఒంటి కాలపై తపస్సు చేసి ఆకాశం నుంచి గంగను భూమి పైకి దించాడని భగీరథుడు యొక్క గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, మొగిలి గంగాధర్, మండపాక బాపన్న దొర, ముమ్మాన వేణుగోపాల్, అడపా రాంబాబు ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌కి గ్రామస్తులు పౌర సన్మానం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో అంబేద్కర్ జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నిక కాబడిన కప్పల శ్రీధర్ ర్యాలీ స్వగ్రామం కావడంతో గ్రామస్తులు ఆదివారం సాయంత్రం పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ పెద్దలందరూ శ్రీధర్‌ని ఘనంగా సన్మానించి శ్రీధర్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృదుస్వభావి, మానవతావాది, ఆపదలో ఆదుకునే బాంధవుడులా ఉండే మనస్తత్వం కలిగిన శ్రీధర్‌కు పదవి రావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. గతంలోని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించి స్వగ్రామం పట్ల తనకున్న అభిమానాన్ని నిరంతరం చాటుకుంటూనే ఉన్నారని, గ్రామంతో పాటు మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా కూడా తన సేవలు ద్వారా పేరు సంపాదించి ముందుకు కొనసాగడంలో దిట్టగా ఉన్న శ్రీధర్ సేవలను వైయస్సార్సీపి అధినేత జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గుర్తించి అనేక పదవులతో పాటు ఇప్పుడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నిక చేయడం పట్ల వారు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ సన్మానానికి కారకులైన మీ అందరికీ కూడా రుణపడి ఉంటానని, ఈ సన్మానం తన పట్ల బాధ్యతను మరింత పెంచిందని, గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం అందిస్తానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సాయిబాబు, నాగరాజు, జీవీ లక్ష్మణరావు, కప్పల శ్యామ్ సుందర్ తదితర నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

# కిమ్స్ ప్రాంగణం.. ఆధ్యాత్మిక సేవల తోరణం..





- వైభవంగా ముగిసిన దశమ వార్షికోత్స బ్రహోత్సవాలు..
- నాలుగు రోజులు ఆధ్మాతికశోభతో పరఢవిల్లిన కిమ్స్ ప్రాంగణం..
- ఆధ్మాత్మితతోనే సమాజ శ్రేయస్సు : చైతన్యరాజు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రెండు దశాబ్ధాలుగా వైద్యసేవలతో ఎనలేని కీర్తిని సంపాదించుకున్న కిమ్స్ యాజమాన్యం అదే సమయంలో ఆధ్మాతికత ద్వారా ఆధ్యాత్మిక సేవల్లో తరిస్తోంది..కిమ్స్ ప్రాంగణంలోనే శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి ఆలయాన్ని నిర్మించి విద్యార్థుల్లోనూ ఆధ్మాతికతను నింపుతోంది.. గత పదేళ్లుగా ప్రతీయేటా ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తోన్న కిమ్స్ ఛైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు), బదరీ లక్ష్మీ దంపతులు ఈ ఏట దశమ వార్షికోత్సవం సందర్భంగా మరింత ప్రతిష్టాత్మకంగా బ్రహోత్మవాలను నిర్వహించారు. మే 2 నుంచి 4వరకు అత్యంత ఘనంగా చేపట్టిన ఈ దశమ వార్షికోత్సవ బ్రహోత్సవాలను చైతన్య రాజు తనయులు కె.రవికిరణ్‌వర్మ, శశివర్మ దంపతులు నేతృత్వంలో ఈకార్యక్రమాలు అట్టహాసంగా ముగిశాయి.. ఈకార్యక్రమాల్లో ప్రముఖ ఆధ్మాతిక ప్రవచన కర్త పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ ఆధ్మాతిక ప్రవచనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు మాట్లాడుతూ మనిషి తనలో దైవాన్ని నింపుకున్నప్పుడే పరిపూర్ణుడుగా జీవించగలడని, ఆధ్యాతికతతో నిండి ఉన్నవారిలోనూ దైవాన్ని చూడగలమన్నారు.. సమాజంలో మానవత్వం, దయాగుణం, సాటివారికి సాయం చేయాలనుకునే ఆలోచన కేవలం ఆధ్మాతికతతోనే అవలంభిస్తాయన్నారు. పాశ్చాత్యధోరణి నానాటికీ వేళ్లూనుకుపోతున్న ఈ సమాజానికి నేటి తరాలకు తరతరాలుగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలతోపాటు దైవం పట్లా భక్తిని నేర్పగలిగితే అది వారిని మహోన్నత వ్యక్తిత్వం వైపు నడిపిస్తుందని చైతన్యరాజు అన్నారు. కిమ్స్ ప్రాంగణంలో ఆలయాన్ని నిర్మించి ఆధ్మాతిక సేవలుద్వారా ఇక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆధ్మాతికతలో ఉండే విశిష్టతను నేర్పేందుకు దోహదపడుతుందన్నారు.

మూడు రోజులపాటు ఆధ్మాతిక శోభ..

అమలాపురం కిమ్స్ ప్రాంగణంలో మొదటి రోజైన శుక్రవారం ఉదయం 5 గంటల నుంచి సంకల్పం, విశ్వక్సేన పూజ, అభిషేకం, స్వామి వారిని పెండ్లికుమారుని చేయడం, దేవేరులను పెండ్లికుమార్తెలను చేయడంతోపాటు అర్చనకార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఇక సాయంత్రం 5 గంటలనుంచి వాస్తుహోమం, ద్వజారోహన, తీర్థప్రసాదవితరణ చేపట్టి అనంతరం బ్రహ్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ ప్రవచనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గని తరించారు. ఇక రెండో రోజైన శనివారం ఉదయం 5 గంటలనుంచి అర్చన, లక్ష్మీహోమం, నీరాజనం, మంత్ర పుష్పంతోపాటు సాయంత్రం స్త్రీలచే సామూహిక లక్ష్మీకుంకుమ పూజ, శ్రీవెంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవం, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఆఖరిరోజైన మూడవ రోజు అనగా మే నెల 4వ తేదీ ఆదివారం ఉదయం ఉదయం సుదర్శన హోమమం, పూర్ణాహుతి, చక్ర స్నానం కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ గ్రామోత్సవంలో పలువురు భక్తులు పాల్గొని జయప్రదం చేశారు. సాయంత్రం 5 గంటలకు పర్యంక శయనోత్సవం, ఆశీర్వచనం, పండిత సత్కారం, నీరాజనం, మంత్రపుష్పం మరియు తీర్థ ప్రసాద వితరణ ఘనంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవాలలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొని జయప్రదం చేసిన స్థానిక భక్తులను, కిమ్స్ సిబ్బందిని కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు(చైతన్యరాజు) అభినందించారు.

# కబడ్డీలో కృష్ణ నెల్లూరు జిల్లాల జట్లు విజయం






రూరల్ ఎమ్మెల్యే నానాజీకి అభినందనలు

గొప్ప క్రీడా కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత నానాజీదే

**కాకినాడ మేజర్‌న్యూస్ :**ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్, కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం సూర్యాపేట వద్ద ఉన్న ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, అనపర్తి, అమలాపురం, కాకినాడ పట్టణం, జగ్గంపేట శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, వనమాడి కొండబాబు, జ్యోతుల నెహ్రూబీ కాకినాడ జిల్లా ఎస్పీ జీ.బిందు మాధవ్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లు వీక్షించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

చిత్తూరు-కృష్ణా జిల్లాల మహిళల జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో కృష్ణా జిల్లా మహిళల జట్టు విజేతగా నిలిచింది. అదేవిధంగా ప్రకాశం-నెల్లూరు జిల్లాల పురుషుల జట్టల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో నెల్లూరు జిల్లా పురుషులు జట్టు విజేతగా నిలిచింది. రెండు, మూడు స్థానాల్లో చిత్తూరు, అనంతపురం, విజయనగరం మహిళల జట్లు నిలవగా, పురుషుల్లో ప్రకాశం, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల జుట్లు నిలిచాయి. అనంతం రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్..ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి బీచ్ క్లినింగ్ బ్యాగ్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీచ్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారులు సురేష్ రెడ్డి (నెల్లూరు), సురేష్ (ప్రకాశం) ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బీవీవీ.శ్రీనివాసరావు, ఇతర సభ్యులు కె.శ్రీనివాస రావు, క్రీడా కోచ్ లు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో అంగరంగ వైభవంగా భగీరథ జయంతి వేడుకలు

- హాజరై భగీరథ మహర్షికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతివేడుకలుజిల్లా అధ్యక్షులు నక్కా కిషోర్ అధ్యక్షతన అంగరంగ వైభవంగాజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కేక్ కట్ చేసి సగర సోదరులందరికీ పంపిణీ చేశారు. మరో అతిథిగా హాజరైన ములికి సత్యనారాయణ కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం భగీరథ జయంతి వేడుకలు ప్రభుత్వపరంగా నిర్వహించుకుంటున్నామని దివి నుంచి భూమికి నీళ్లు తీసుకొచ్చిన బ్రహ్మ ఋషి భగీరథ మహర్షి అని ఆయన వంశస్థులుగా మీరు ఆనీళ్లు భూమి దశదిశల వ్యాప్తి చేశారని అన్నారు. భగీరథ మహర్షి విగ్రహాన్ని పుష్కర ఎత్తిపోతల పథకంవద్ద ఏర్పాటుచేస్తానని సగర సోదరులందరికీ జగ్గంపేటలో కమ్యూనిటీ భవనాలు నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు నృత్యంలో శిక్షణ



**పెదపాడు,మేజర్ న్యూస్ :** పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థిని, విద్యార్థులకు నృత్య శిక్షణలో భాగంగా రీసోర్స్ పర్సన్ పి.రవీంద్ర బాబుచే డాన్స్ నేర్పించడం జరిగినది. అనంతరం ఇండోర్ గేమ్స్ లో భాగంగా క్యారమ్స్ ఆట నేర్పించి ఆడించుట జరిగింది. ఈ కార్యక్రమమునకు10 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

# జర్నలిజంలో అనేక మార్పులు

– పాత్రికేయులకు అండగా ఉంటా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జర్నలిజంలో ఎన్నో మార్పులు వచ్చాయని, నాటి తరానికి నేటి తరానికి ఎంతో మార్పు ఉందని మాజీ మంత్రి, మాజీ స్పీకర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. స్వాతంత్ర కాలం నాటి నుంచి మీడియాకు ఎంతో ప్రాధాన్యత ఉంది అన్నారు. ఆదివారం కాకినాడ జేఎన్టీయూలో జరిగిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కాకినాడ జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గతంలో జర్నలిజం స్వేచ్ఛగా ఉండేదని నేడు యాజమాన్యాలు ఆయా పార్టీలకు కొమ్ముకాసే విధంగా మారాయి అన్నారు. రాజకీయ నాయకులతోపాటు అందరి జీవితాల గురించి, వారి మంచి గురించి వార్తలు రాసే జర్నలిస్టులు వారికోసం వారు వార్తలు రాసుకోలేరు అన్నారు. జర్నలిస్టులతో తనకు మంచి పరిచయాలు ఉన్నాయన్నారు .తనను జర్నలిస్టులు కలిసినప్పుడు మా కోసం రాస్తున్నారు. మీ జీతాల కోసం మీకోసం ఎందుకు రాసుకోరంటూ సూచించేవాడిని అన్నారు. నాయకులను పొగిడితే ఒక విధంగా , విమర్శిస్తే మరో విధంగా ప్రభుత్వంలో సహకారం అందించే విధంగా ఉండకూడదు అన్నారు. జర్నలిస్టులు అందరిని ఒకేలా చూసే విధానం రావాలి అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిబంధనల ప్రకారం ప్రభుత్వాలు చేయాల్సిన కార్యక్రమాలు చేయాలని సూచించారు గతంలో పత్రికలలో వార్తల కోసం ఎదురు చూసేవారని ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన తర్వాత పత్రికలో వార్త మరునాడు రావడంతో ఎలక్ట్రానిక్ మీడియా ప్రాధాన్యత పెరిగింది అన్నారు. ఇదే సమయంలో విచ్చలవిడిగా సోషల్ మీడియా పెరిగిపోవడంతో వారికి ఎక్కువ స్వేచ్ఛ వచ్చేసింది అన్నారు. ఎవరికి నచ్చినట్టు వారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తున్నట్టు తెలిపారు. నిజాన్ని నికార్సుగా బయటపెట్టాలని సూచించారు. తాను 1983లో తొలిసారి మంత్రి అయినప్పుడు నుంచి కూడా పాత్రికేయులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. తన 43 ఏళ్ల రాజకీయ జీవితంపై ఒక పుస్తకం రాయడం జరిగిందని, మరో రెండు పుస్తకాలు రాస్తున్నానని తెలిపారు. జర్నలిస్టులు తనకు సూచించిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య, ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేస్తున్నారని తెలిపారు. యనమల వంటి సీనియర్లకు పాత్రికేయుల సమస్యలు చెబితే పరిష్కారం అవుతాయి అన్నారు. పాత్రికేయ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు .మరో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తాను రాజకీయాలకు రాకముందు నుంచి కూడా పాత్రికేయులతోనే కలిసి ఉండేవాడిని అన్నారు. స్థానికంగా గాని, రాష్ట్రవ్యాప్తంగా గాని జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టికి తెస్తే తాను పరిష్కరించడం, అవసరమైతే యనమల వంటి పెద్దలు దృష్టికి తీసుకెళ్లి అవి పరిష్కారం అయ్యే విధంగా చూస్తాను అన్నారు. పాత్రికేయుల సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టింది అన్నారు. చివరికి కరోనాలో చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబాలకు రూ.5 లక్షలు ఇస్తామని జీవో విడుదల చేసి రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. 29,700 ఉన్న అక్రిడేషన్లను 9వేలకు తగ్గించేసి జర్నలిస్టులను చిన్నచూపు చూసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జర్నలిస్టులను ఉదారంగా ఆదుకుంటోందన్నారు. ఎవరైనా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యంతో ఉంటే వారికి వైద్య ఖర్చులకోసం నేరుగా ముఖ్యమంత్రి నిధులు ఇస్తున్నారని అదేవిధంగా 30% ఎమ్మెల్యేలు ఇస్తే మిగిలిన 70% చంద్రబాబు ఇస్తున్నారని తెలిపారు. అక్రిడేషన్ల గడువు ముగిసింది. కొత్త అక్రిడేషన్లు ఇవ్వడం లేదు అన్నారు. ఈ ఏడాది మార్చి వరకు పొడిగించారు. మళ్ళీ ఈనెల వరకు పొడిచించారు. ఈ నెలలో జరిగే మంత్రివర్గ సమావేశంలో అక్రిడేషన్‌పై నిర్ణయం తీసుకుని కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని సూచించారు. ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత బలమైన శక్తిగా ఈ యూనియన్ అవతరించింది అన్నారు. పోరాటాలకు పురిటిగడ్డగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉందన్నారు. బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలలో ఏపీడబ్ల్యూయూజే తరపున ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు కమిటీలు నియమించడం జరిగిందన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రతినిధి శ్రీరామమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం కమిటీలను నియమించారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించాలి : ఇన్స్పెక్టర్ సబిత

– యూత్ రెడ్ క్రాస్ శిబిరంలో ప్రత్యేక అంశాలపై శిక్షణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ మరియు కాకినాడ శాఖ వారిచే యూత్ రెడ్ క్రాస్ రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరంలో మూడవ రోజు విద్యార్థులకు యోగశిక్షణ, కెరియర్ గైడెన్స్, పర్యావరణ పరిరక్షణ, రహదారి భద్రత, సైబర్ నేరాలపై వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాలుగు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సులో మూడవ రోజు ఉదయం విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆది గురు యోగ పీఠం యోగా గురువులు శ్రీ సద్గురు సచ్చిదానంద యోగి సూర్య నమస్కారాలను, వాటి ప్రయోజనాలను బ్రెయిన్ యోగ పద్ధతులను నేర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు యోగా గురువుకు ధన్యవాదాలు తెలిపారు. డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అంశాలపై ఆదిత్య డిగ్రీ కళాశాల క్యాంపస్ ఇంచార్జి ఎన్ మూర్తి ప్రసంగించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు శ్రమించాలి అని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణలో పాటించాల్సిన నియమాలపై ఆల్ ఈజ్ వెల్ ఫౌండర్ ఎన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రసంగించారు.పర్యావరణాన్ని పరిరక్షించడంలో యువత బాధ్యత వహించాలి అని పిలుపునిచ్చారు. ఇంటికి ఒక్క మొక్క నాటి సంరక్షణ చేయడం వలన భూతాపాన్ని తగ్గించగలమని తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని దానికి యువత చాలా అవసరమని అన్నారు. మధ్యాహ్న కార్యక్రమాలలో భాగంగా రహదారి భద్రత నియమాలపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సబిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని రహదారి భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. రహదారిపై ఉన్న సిగ్నల్స్ మరియు మ్యానిటరీ గుర్తులను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సూరెడ్డి నాగేశ్వరావు బృందం మురళి గానంతో అలరించారు.ఈ శిబిరానికి విచ్చేసి తమ అమూల్య మైన సందేశాన్ని విద్యార్థులకు అందిస్తున్న శిక్షకులకు రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, కాకినాడ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి, సెక్రటరీ కె శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కోఆర్డినేటర్లు ఎస్ దుర్గాదేవి, ఎస్ సత్యనారాయణ, ఎస్ మల్లేశ్వరరావు, వి చిరంజీవి, వి నాగరాజు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాజవొమ్మంగి , మేజర్ న్యూస్ :** మండలం లోని రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 ఏళ్ల క్రితంపదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పాఠశాలలో జరిగింది. 2007బి 2008లో చదువుకున్న 120 మంది పూర్వ విద్యార్థులుఉద్యోగ, వృత్తి నిమిత్తం వివిధ ప్రాంతాల్లోఉన్నత స్థాయిల్లో స్థిరపడి నేడు పాఠశాల ప్రాంగణంలో 80 మంది విద్యార్థులు అడుగు పెట్టి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొనిఒకరియోగ క్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. అప్పటికి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం అప్పటి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, విజయలక్ష్మి దంపతులను, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎంఈ ఓ సూరయ్య రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ మరిచర్ల శ్రీనువాసు, పూర్వ విద్యార్థులు సీతారామరాజు, మత్తూర్తి శివశ్రీను, కరాసు శ్రీనివాస్, గొల్లపల్లివెంకట మహేష్,వెంకటలక్ష్మి, చంద్ర, యామిని తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ధవళేశ్వరం బోట్ ఆఫీసు వీధి నివాసితురాలు గ్రంధి సుజాత కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సొంత డబ్బుతో రాజమహేంద్రవరంలో గల గౌతమ్ యూరాలజీ %ఠ% కిడ్నీ సెంటర్ లో శస్త్ర చికిత్స చేయించు కున్నారు, సమీపంలో ఉన్న వారి ఆర్థిక పరిస్థితి గ్రహించి జిల్లా టీఎన్టీయూసీ అధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టి కి తీసుకు వెళ్ళగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 50 వేల రూపాయలు చెక్కు బుచ్చయ్య చౌదరి గారి నివాసంలో బాధితురాలు సుజాతకు అందజేశారు, ఈసందర్భంగా రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలు ఇబ్బందులను గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వివరించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్నింటి ఏక బాబు, ఆళ్ళ ఆనందరావు, సావాడ శ్రీనివాసు రెడ్డి, వర్రే రాజేష్ తదితరులు పాల్గొన్నారు, బాధితురాలుకు చెక్కు అందజేసినందుకు ధర్మరాజు బుచ్చయ్య చౌదరి కి ధన్యవాదములు తెలియజేశారు.